
యలు తెలిపించాలని తెలిపారు.

లావు రత్తయ్య ఆకాంక్షించారు. కేసీపీ సుష్మ పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం, సా సాయం అందచేశారు.

అన్ని కులాలు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి



భట్రాజు సంఘం సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ

పదమటి : అన్ని కులాలు కుల వృత్తులతో పాటు విద్యకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. రామరాజ భూషణ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల భట్రాజు పేద, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాల పంపిణీ, సంఘం 31వ వార్షిక వేడుకలు ఆదివారం జిల్లా ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ హాల్‌లో జరిగాయి. జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, నగర మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనురాధ మాట్లాడుతూ చదువులో ప్రతిభ చూపిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించే దిశలో భట్రాజు సంఘం పారితోషకాలు ఇవ్వటం అభినందనీయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. భట్రాజు కులస్తుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతను అందించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ, విద్య ఏ ఒక్క కులం, ఏ ఒక్క వర్గం సొత్తు కాదన్నారు. విద్యలో రాణించటానికి, ప్రతిభ ను ప్రదర్శించటానికి కులమతాలు అడ్డంకి కావన్నారు. సంఘం సొంతంగా సమకూర్చు కున్న రూ.11 లక్షల మూలధనంతో విద్యా ర్థులకు చేయూతను ఇవ్వాలని సంకల్పించిన భట్రాజు సంఘం ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో



చైర్‌పర్సన్ అనురాధ, మేయర్ కోనేరు శ్రీధర్‌లను సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

రామరాజ భూషణుడు విగ్రహం ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తానని, విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం కూడా ఉండాలన్నారు. అతిథుల చేతుల మీదుగా భట్రాజు వేద, మెరిట్ విద్యార్థులకు పారితోషకాలు పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, ఒక్కొక్కరికి రూ.2000ల పారితోషకం, జిల్లాలో 6 నుంచి 10 చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1500, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఇంటర్ నుంచి పీజీ వరకూ చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2000ల చొప్పున పారితోషకాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖులకు సన్మానం నిర్వహించారు.

మైదుకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ నీహెచ్.రంగసింహా, ప్రముఖ పారిశ్రామిక వేత్త సరన్వతి రాజగోపాలరాజు, తంగెళ్ల శేషంరాజు, గవర్రాజు వెంకట్రామరాజు, బి.వి.అప్పలరాజు, నంఘం అధ్యక్షులు కూరపాటి కోటంరాజు, కార్యదర్శి నరికొండ నవీన్, ట్రెజరర్ పి.జయప్రకాష్‌రాజు పాల్గొన్నారు